**Eenadu, 8th June 2008**

# చిరు ధాన్యాల సాగు ప్రోత్సహిస్తే ఆహార భద్రత

**ఖైరతాబాద్:** జొన్న, సజ్జ, కొర్రలు, రాగి, సామ తదితరాలైన చిరు ధాన్యాలను ప్రోత్సహిస్తే పోషక విలువల కొరత ఉండదని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ సూచించింది. కాలానుగుణంగా ఈ పంటలు దూరం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. శనివారం సొసైటీ జాతీయ కన్వీనర్ పీవీ సతీష్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రతినిధులు డి. భార్మెగౌడ్, విజయ్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంతో పోలిస్తే పేదల ధాన్యాలైన చిరు ధాన్యాల సాగు 35 నుంచి 40 శాతం తగ్గిందని పేర్కొన్నారు. వరి (బియ్యం)తో పోలిస్తే చిరు ధాన్యాలలో పోషకవిలువలు అనేక రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. వీటి సాగుతో ఆహార భద్రతతో పాటు ఆరోగ్యం, పోషకవిలువలు, బతుకుదెరువు, మేత, పర్యావరణ సమతుల్యం తదితర పది ఉపయోగాలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా చిరు ధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెరుకు పంటకు ఎకరాకు రూ.9వేలు ఇస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు పండించే రైతులకు ఎకరాకు కనీసం రూ.5వేలు ప్రోత్సాహకంగా ఇవ్వాలన్నారు. ప్రపంచంలో పేదదేశాల్లో ఉన్న పౌష్టిక విలువలకంటే మన దేశంలో పౌష్టిక విలువ తక్కువ ఉందని పేర్కొన్నారు.